# భట్టి నికలిసిన విద్యుత్ ఎస్ సి



8లో

సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం 10, మార్చి 2025 | 8 పేజీలు

- మార్కెట్ ఎప్పుడు పూర్తి అవుతుందో తెలియని స్థితి
- ఇప్పటికీ ఖర్చైనా కోటి రూపాయలు రోడ్డుపాలేనా?
- కాంట్రాక్టర్ చేతులు ఎత్తేస్తున్న పరిస్థితి
- పట్టించుకోని గత ప్రస్తుత ప్రభుత్వాలు

## శిథిలావస్థలో జెకె ఇంటిగ్రేటెడ్

# మార్కెట్ పిల్లర్ రాడ్స్?



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ఎల్లాండు పట్టణంలోని జెకె డిజిటల్ లైబ్రరీ పక్కనగల ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పనులు ప్రారంభమై రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ గత ప్రభుత్వము ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పిల్లర్స్ లోని సగం నుండి పైభాగం వరకు ఉన్న రాడ్స్ ఎండకు ఎండి వానకు తడుస్తుండడంతో తుప్పు పట్టిన రాడ్స్ బలం క్షీణించి దానిపైన వేసే స్లాబ్ భవిష్యత్తులో కూలిపోయే ప్రమాదం పొంచి ఉందని పట్టణంలోని ప్రజలు పేర్కొకుంటున్నారు. ఇప్పటికే రూ 80 నుండి 90 లక్షలు ఖర్చు అయ్యాయని గత ప్రస్తుత ప్రభుత్వము నిర్మించిన దానికి డబ్బులు విడుదల చేయలేకపోవడంతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం చేయలేకపోతున్నామని సదరు కాంట్రాక్టర్ పేర్కొనడం గమనార్హం. ఇప్పటికే వడ్డీకి తెచ్చి నిర్మాణం చేసి ఉన్నామని కాంట్రాక్టర్ ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం ఖర్చు కట్టినంత వరకు అయినా అవి మంజూరు చేస్తే మరికొంత నిర్మించి స్లాబు వేసే అవకాశం ఉండేదని కాంట్రాక్టర్ పేర్కొంటున్నారు.

వివరాలు 2లో..




## భద్రాద్రి కొత్తగూడెం మహిళా ఉత్పత్తులకు హైదరాబాద్‌లో విశేష ఆదరణ

- కలెక్టర్ ఆలోచనతో నాలెడ్జి సిటీలో మహిళా ఉత్పత్తుల ప్రదర్శన
- ఆకర్షణీయమైన ప్యాకింగ్‌తో మహిళా ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్
- భద్రాద్రి కొత్తగూడెం మహిళా సంఘాలకు మార్కెటింగ్‌లో కొత్త మార్గదర్శకం

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)- జిల్లా కలెక్టర్ జితేశ్.వి. పాటిల్ ఆలోచన మేరకు ఎక్స్ ప్లోర్ భద్రాద్రి కొత్తగూడెం కార్యక్రమంలో భాగంగా ఈనెల 9న హైదరాబాద్ మాదాపూర్‌లోని నాలెడ్జి సిటీలో ఓ ఆర్గనైజేషన్ నిర్వహించిన రన్ ఫర్ హర్ అనే కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మహిళలు పాల్గొని తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో 10 కిలోమీటర్లు, 5 కిలోమీటర్లు, 3 కిలోమీటర్ల రన్ నిర్వహించబడింది, ఇందులో సుమారు 1000 మంది మహిళలు పాల్గొన్నారు.

2వ పేజీలో...

## తమ ప్రాంతానికి అన్యాయం చేసి నీళ్లు తీసుకెళ్తే చూస్తూ ఊరుకోం





- భూములు ఇచ్చిన రైతులకు నీళ్లు ఇవ్వరా..?
- తమ ప్రాంతానికి నీళ్లు ఇవ్వకుంటే చుక్క నీరు కూడా పోనీయం
- కెసిఆర్ పై నమ్మకంతో రైతులు భూములు ఇచ్చారు ఆ నమ్మకాన్ని కాంగ్రెస్ వమ్ము చేయొద్దు
- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ వద్ద నిరసన దీక్ష పాల్గొన్న రైతులు

అన్నపురెడ్డిపల్లి/ చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)- లక్షల రూపాయల విలువ చేసే భూములను సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ కోసం అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, మండలాలకు చెందిన రైతులు ఇచ్చారని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమ ప్రాంతానికి చెందిన రైతులకు నీళ్లు ఇవ్వకుండా ఇతర ప్రాంతాలకు నీళ్లు తరలిస్తూ ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం చేస్తున్నారని, రైతులు, బిఆర్ఎస్ నేతలు, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, మండలాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, రైతులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

2వ పేజీలో...

## సింగరేణి శైలో బంకర్ కాలుష్యంతో మరో ప్రాణం బలి

నెల రోజులుగా నిరసన తెలుపుతున్న స్పందించని సింగరేణి అధికారులు.

ప్రజా క్షేమం పట్టని ప్రభుత్వాలు.

5లో







8లో

## ఆకాశంలో ఎగురుతున్న చేపలు

అంతా మా ఇష్టం అంటున్న చేపల సొసైటీ వారు

# శిధిలావస్థలో జెకె ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పిల్లర్ రాడ్స్?

మొదటి పేజీ తరువాయి



డిజిటల్ లైబ్రరీ, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం కోసం జెకె ప్రధాన రహదారి ప్రక్కనగల సుమారు మూడున్నర ఎకరాలు గల స్థలంలో ఉన్న కోటర్స్ ని నెలమట్టం చేసి చదును చేయించి స్థానిక సింగరేణి యాజమాన్యం స్థానిక మున్సిపల్ కార్యాలయానికి అందజేశారు. అనంతరం డిజిటల్ నిర్మాణం ఒక కాంట్రాక్టర్కు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం మరొక కాంట్రాక్టరకు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం డిజిటల్ లైబ్రరీకి నిధులు మంజూరు చేయకపోయినా సదరు కాంట్రాక్టర్ నిర్మించి పూర్తిచేసి ఇచ్చామని పూర్తి చేసినప్పటికీ డబ్బులు మంజూరు చేయలేదని సదరు డిజిటల్ లైబ్రరీ కాంట్రాక్టర్ ఆవేదన చెందారు. డిజిటల్ లైబ్రరీ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం కోసం సుమారు మూడున్నర ఎకరాల స్థలంలో నిర్మితమైయున్న క్వాటర్స్ సింగరేణి కుటుంబాలతో కళకళలాడుతూ చక్కని రహదారులతో లైటింగ్లతో ఉన్న నేపథ్యంలో డిజిటల్ లైబ్రరీ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కోసం స్థానిక సింగరేణి యాజమాన్యం క్వార్టర్స్ ను ఖాళీ చేయించి మొత్తం మూడున్నర ఎకరాలలో ఉన్న కోటర్స్ ను నేలమట్టం చేసి సదరు మూడున్నర ఎకరాల స్థలాన్ని మున్సిపల్ అధికారులకు హ్యాండ్ ఓవర్ చేశారు. అనంతరం మున్సిపల్ అధికారులు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ డిజిటల్ లైబ్రరీ కోసం సింగరేణి యాజమాన్యం సంబంధితఅధికారులకు అప్పగించారు. దీంతో డిజిటల్ లైబ్రరీ పూర్తయింది కానీ ఇంటి గ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉన్నదన్న చందంగా ఉంది. తొమ్మిది కోట్ల ప్రాజెక్టుకు ఇప్పటికే సదరు కాంట్రాక్టర్ పెట్టిన 90 లక్షల నిధులతొ నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పిల్లర్స్ సగం పైనే నిలబడి ఉన్న రాడ్లుతుప్పు పట్టి బలహీనమవుతున్నదశలో వున్నాయి. మరొక ప్రక్క సిమెంట్ పిల్లర్స్ కట్టకుండా మొత్తం రాడ్స్ బుట్ట కట్టి నిలబడి ఉన్నాయి. గత రెండు సంవత్సరాలుగా మొత్తం రాడ్స్ రస్ట్ పట్టి ఉన్న రాడ్స్ పై రేపు స్లాబ్ వేస్తే అది కొద్దినెలలోనే కూలి పోయె ప్రమాదం ఉంటుందని పలువురు ఆవేదన చెందుతున్నారు. రూ 9 కోట్ల ప్రాజెక్టు పై అధికారులు అటు ప్రభుత్వం ఇటు ప్రజాప్రతినిధులు సదరు కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. నిధులను ప్రభుత్వం ఎప్పుడు మంజూరు చేస్తుందో, సదర్ కాంట్రాక్టర్ ఎప్పుడు నిర్మించి ఇస్తాడొ ఎవరికి అంతు పట్టని విధంగా ఉంది. ఇప్పటికయినా సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు స్పందించి ప్రజలకు అవసరమైన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ని త్వరగా నిర్మించి ఇస్తారని ఆశిద్దాం.

# భద్రాద్రి కొత్తగూడెం మహిళా ఉత్పత్తులకు హైదరాబాద్‌లో విశేష ఆదరణ

మొదటి పేజీ తరువాయి






ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మహిళలు స్వయంగా తయారుచేసిన కరక్కాయ టీ పౌడర్, తేనే, ఫ్లేవర్ తేనే, విప్పపూలు, విప్పనూనె, మిల్లెట్స్‌తో తయారుచేసిన మిల్లెట్ బిస్కెట్స్, గిరి ప్రొడక్ట్స్ అయిన సబ్బులు, న్యూట్రిమిక్స్, డ్రైమిక్స్ వంటి వివిధ ఉత్పత్తులు ఆకర్షణీయమైన ప్యాకింగ్‌లో ప్రదర్శించబడ్డాయి. వాటి ఆకర్షణీయమైన ప్యాకింగ్ సందర్శకులను విశేషంగా ఆకర్షించింది. ఈ ఉత్పత్తులను ఈవెంట్‌లో పాల్గొన్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వైద్యులు, వివిధ రంగాల్లో ఉన్న మహిళలు విశేషంగా కొనుగోలు చేసి ప్రోత్సాహం చూపించారు. జిల్లా కలెక్టర్ జితేశ్.వి. పాటిల్ ఆలోచనకు మహిళా సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగ జ్యోతి (డీపీఎం), వెంకయ్య (ఏపీఎం) తదితరులు పాల్గొని మహిళల ఉత్పత్తులకు ప్రోత్సాహం అందించారు.

# తమ ప్రాంతానికి అన్యాయం చేసి నీళ్లు తీసుకెళ్తే చూస్తూ ఊరుకోం







మొదటి పేజీ తరువాయి

ముందుగా అన్నపురెడ్డిపల్లి మండలం గుంపెన పంచాయతీలో ఉన్న సీతారామ ప్రాజెక్టు కెనాల్ వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, కెసిఆర్ చిత్రపటానికి గోదావరి జలాలతో జలాభిషేకం, పాలాభిషేకం, నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారి పక్కనే నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పై నమ్మకంతో సీతారామ ప్రాజెక్టు కాలువ కోసం రెండు పంటలు పండే భూములను ఇవ్వడం జరిగిందన్నారు. ఆనాటి ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలకు కాలువలు ద్వారా చెరువులు నింపి రెండు పంటలకు నీరు అందిస్తామన్న లక్ష్యంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కానీ నేడు అదికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ ప్రాంతానికి చెందిన రైతులకు నీళ్లు ఇవ్వకుండా తిరిగి సాగర్ కాలువలు ఉన్న రైతులకే నీరు ఇవ్వడంపై ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయలేకపోతున్నారని, కేవలం మూడు నియోజకవర్గాలకే లబ్ధి పొందే విధంగా మంత్రులు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓవైపు ఖమ్మం జిల్లాలో సాగర్ కాలువ ద్వారా నాగార్జునసాగర్ నీళ్లు, పాలేరు నీళ్లు పారుతున్నప్పటికీ తిరిగి సీతారామ ప్రాజెక్టు నీళ్లు వాళ్లకి ఇవ్వటం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వానాకాలంలోపు కాలువల నిర్మాణం చేపట్టి అశ్వరావుపేట నియోజకవర్గం లోని ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, అలాగే జూలూరుపాడు, మండలాల రైతులకు సాగునీరు, త్రాగునీరు, అందించాలన్నారు. తమ ప్రాంత రైతులు అవసరాలు తీరిన తర్వాతనే దివో ప్రాంతాలకు నీరు విడుదల చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ ప్రాణాలు అడ్డుపెట్టి ఐన సరే నీళ్లు దిగువకు వెళ్లకుండా చేస్తామన్నారు. అలాగే రైతులతో కలిసి దశల వారి ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వ తీరును ప్రజల్లో ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరు మండలాల రైతులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వేముల హరీష్, మాజీ వైస్ ఎంపీపీ మామిళ్ళపల్లి రామారావు, వద్ది వెంకటేశ్, బొల్లంపల్లి ప్రవీణ్, జూపల్లి కిరణ్, చంద్రుగొండ మండల రైతు సమన్వయ సమితి మాజీ సభ్యులు నరుకుల్ల వాసు, నున్న గోపాలరావు, సన్నెపల్లి సుధాకర్, నూనె చంటి, సుధీర్, కోటేశ్వరరావు, వెంకటరావు, శివ, వెంకట్రావు, శ్రావణ్ కుమార్, ఎస్డి యాకూబ్, మాణికల వెంకటేశ్, ప్రసాద్, సుభాని, బాజీ, గాలిబ్, సురేష్, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు





**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్నశ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండి భక్తులు తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. అదేవిధంగా దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి అభిషేకములు నిర్వహించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, సిబ్బంది పర్యవేక్షించారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి సూరేపల్లి నందా

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)నకు ఆదివారం తెలంగాణ హైకోర్టు జడ్జి సూరేపల్లి నందా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి పూజల అనంతరం వేదపండితులు, అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదంను అందించారు.

## నేడు ఆలయంలో కానుకల హుండీల లెక్కింపు

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో శ్రీ అమ్మవారికి భక్తులు మొక్కుబడిగా సమర్పించిన కానుకల హుండీలను సోమవారం ఉదయం 8.00 గంటల నుండి దేవాలయం ఆవరణలో లెక్కింపు చేయనున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని శేషగిరి నగర్ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళలలకు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా కరిష రత్నకుమారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వందరోజుల పనిచేసే శ్రామిక మహిళలకు పనికి తగ్గ వేతనం చెల్లించటలేదని, గత సంవత్సరంలో చేసిన పని డబ్బులు ఈ కొత్త సంవత్సరంలో డబ్బులు కూడా సరిగా రావడం లేదన్నారు. ఎండలు ముదురుతున్న వందరోజుల పని చేసే దగ్గర టెంట్ వేయడం కానీ, మజ్జిగ ఇవ్వడం చాలా చోట్ల జరగడం లేదని, ఎండలకు అనారోగ్య భారిను పడకుండా వారికి కావలసిన సౌకర్యాలు కల్పించాలని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మహిళా సమాఖ్య తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రతి పనిలో మహిళల శ్రమను దోచుకుంటున్న బట్టల షాపు, ఫ్యాన్సీ షాప్, ల యాజమాన్యం వారికి సరియైన సౌకర్యాలు కల్పించకుండా ఐదు ఆరువేల జీతాలతో షాపుల్లో పెట్టుకొని మహిళల శ్రమను దోచుకుంటున్నారని , వారి శ్రమను గుర్తించి వేతనాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంది సరోజ, ఝాన్సీ, షర్మిల, స్వప్న, విజయ, హైమావతి, ఏసు మణి, సునీత, శాంతి, సుశీల, అరుణ, రజిత, పద్మ,,సావిత్రి, జమ్మి,సక్రి,రమాదేవి, సరోజ, జయ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాయల సుభాష్ చంద్రబోస్ విప్లవస్ఫూర్తిని అనుసరిద్దాం



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) – దివంగత రాయల సుభాష్ చంద్రబోస్ అనుసరించిన విప్లవ స్ఫూర్తిని నేటి తరం విప్లవకారులు అనుసరించినప్పుడే విప్లవాన్ని ముందుకు తీసుకుపోవచ్చునని సిపిఐ ఎం ఎల్ ప్రజాపంథా నేతలు బుర్ర వెంకన్న, అజ్మీర బిచ్చ అన్నారు. రవన్న 9వ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక చంద్ర కృష్ణమూర్తి ఫస్ట్ భవన్ లో రవన్న చిత్రపటానికి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అరుదైన ఆదర్శ కమ్యూనిస్టు, విప్లవ ఆచరనే గీటురాయిగా విప్లవోద్యమాన్ని నడిపి అడవికి,మైదానానికి సుదీర్ఘ విప్లవ బాటసారిగా నిలిచిన రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) చివరి శ్వాస వరకు విప్లవాన్ని ఆకాంక్షించి అమరత్వం పొందాడని వారు అన్నారు. మితవాదం,అతివాదానికి వ్యతిరేకంగా పోరాడి నిజమైన విప్లవ సూత్రాలను కార్యకర్తలకు బోధించి విప్లవ మాస్టారుగా విప్లవద్యమంలో ప్రయాణించాడని ఈ క్రమంలో ఎన్ని నిర్బంధాలు ఎదురైనా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిబ్బరంగా నిలబడ్డాడని వారు అన్నారు. వ్యవస్థలో విప్లవాత్మక మార్పులను ఆశించి ప్రజా ఉద్యమాలను బలంగా నిర్వహించడమే రవన్నకు నిజమైన నివాళులు అర్పించడం అవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడి యస్యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, జర్పుల సుందర్, సావిత్రి,ఇల్లందు మండల నాయకులు శ్రీరాం కోటయ్య, గాంధీ, బుర్ర రాఘవులు, పి వై ఎల్ నాయకులు దేవా, లక్ష్మయ్య, వాంకుడోత్ శంకర్,శాంతారావు, బాలు,ముత్తక్క తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డా నాగేశ్వరరావును పరామర్శించిన టిడిపి ఇన్చార్జ్ కట్రం స్వామి దొర



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామ నివాసి దొడ్డా నాగేశ్వరరావును అశ్వరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కట్రం స్వామి దొర ఆదివారం పరామర్శించారు. ఇటీవల హైదరాబాద్ హాస్పిటల్ లోని గుండె చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నాగేశ్వరరావును పరామర్శించి ఆరోగ్యం తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే పూర్తిగా కోలుకునే వరకు ఇంటి వద్దనే ఉండి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. పరామర్శించిన వారిలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి వలీ పాషా, నార్లపాటి శ్రీనివాసరావు, గడ్డిపాటి సత్యం, బాల శ్రీనివాసరావు, మట్ట స్టాలిన్, పర్వత నేను ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో అంతరాయం లేని విద్యుత్ సరఫరా



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– వేసవి కాలంలో విద్యుత్ డిమాండ్ను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ శాఖ అధికారులు పకడ్బందీ కార్యాచరణ నిర్వహిస్తున్నారు. చుంచుపల్లి మండలం లో విద్యుత్ వినియోగం అధికంగా ఉన్న ప్రాంతాలలో ఇప్పటివరకు 100 కేవిఏ ట్రాన్స్ ఫార్మర్లు 5, అదేవిధంగా 160 కే వి ఏ ట్రాన్స్ ఫార్మర్లు 1 సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఏర్పాటు చేసారు . జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ మహేందర్ చేతుల మీదిగా బైపాస్ రోడ్ లో, చుంచుపల్లి తండాలో ట్రాన్స్ ఫార్మర్లను ఛార్జ్ చేయడం చేసారు. ఈ కార్యక్రమం లో భాగంగా డివిజనల్ ఇంజనీర్ రంగస్వామి , అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ హేమ చంద్ర బాబు , అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మి నర సింహ రావు, చుంచుపల్లి మండల విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్‌కు అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు హాజరుకావాలి

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



భద్రాచలం ఐటీడీఏ ,సూర్య (మేజర్‌న్యూస్)– భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## ఆశా వర్కర్‌పై అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి : సిఐటియు



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– జగిత్యాల ఆశ వర్కర్ పై జరిగిన అత్యాచారానికి నిరసనగా శ్రామిక మహిళా కమిటీల రౌండ్ టేబుల్ సమావేశం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగింది. ఆశా వర్కర్ పై అత్యాచారం చేసిన దుండగుడిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి జైలుకు పంపాలని సిఐటియు నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా నాయకులు అబ్దుల్ నబి, ఈసం వెంకటమ్మ, సుల్తానా, తాళ్లూరి కృష్ణ, గంధసిరి ఉమాదేవిలు మాట్లాడుతూ ఫిబ్రవరి 27 న జగిత్యాల జిల్లా వడ్డేలింగాపూర్ కు చెందిన ఆశా వర్కర్ దుబ్బ రాజన్న జాతర సందర్భంగా విధులు నిర్వహించుకొని సాయంత్రం ఇంటికి వెళ్తున్న సందర్భంలో ఓ వ్యక్తి ఆమెను బెదిరించి లైంగిక దాడికి పాల్పడ్డాడని,ఇట్టి విషయమై ఆశా వర్కర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా నిందితున్ని అరెస్టు చేయకపోవడంతో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్,తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ నేతలు మండిపడ్డారు ఆశా వర్కర్ కు సంఘీభావంగా రాష్ట్రవ్యాప్త నిరసనలు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే నిందితుడిపై ఎస్ సి ఎస్ టీ ఎట్రాసిటీ కేసు పెట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత ఆశా వర్కర్ కు చట్ట ప్రకారం పరిహారం చెల్లించాలనిడిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇల్లందు సెంటర్ లో శ్రామిక మహిళా సీఐటీయూ యూనియన్ ఆధ్వర్యంలో ప్లే కార్డులు ప్రదర్శించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆశా వర్కర్ పై అత్యాచారం చేసిన నిందితుని కఠినంగా శిక్షించాలని ఆశ వర్కర్ కు నష్టపరిహారం రూ10 లక్షలు చెల్లించాలని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, ఈసం వెంకటమ్మ, సుల్తానా, తాళ్లూరి కృష్ణ, గందసిరి ఉమాదేవి లు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కే మరియా ఎస్ కే ఫాతిమా, ఆలేటి సంధ్య, సోమ లక్ష్మీ, యాకమ్మ,రేణుకా పాల్గొన్నారు.

## ఘనంగా గిరిజన బాలాజీ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

### కొండపల్లి గోపాలరావు కిషన్ రజిత దంపతులు నిర్వహణ

### హాజరైన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హాథిరామ్ నాయక్



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– గిరిజన బాలాజీ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కొండ పెల్లి గోపాలరావు, కిషన్ రజిత దంపతుల నిర్వహణలో ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హాతిరాం నాయక్,విశిష్ట అతిథిగా మున్సిపల్ కమిషనర్ అలివేలు మంగతాయారు డి ఆర్ డి ఓ పీడీ శ్రీనివాసులు హాజరై అంగరంగ వైభవంగా గిరిజన బాలాజీ స్వామివారి కళ్యాణం తిలకించారు. శ్రీ రంగం అజయ్ సాయి చక్రి శ్రీ రంగం విజయ్ సాయి చక్రి అయ్య గారులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండలం మరియు ఆళ్లపల్లి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పూజలో పాల్గొని మొక్కులు తీర్చుకున్న అనంతరం కళ్యాణం తిలకించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్న దాన కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఉపాధ్యాయులు నాయకులు ఇస్లావత్ బాలు నాయక్, బనాత్ మోహన్, సోన్లు నాయక్, బీజేపీ జిల్లా నాయకులు బాలాజీ నాయక్ ,మండల అధ్యక్షులు శంభు నాయక్ ,నగేష్ బాలు ,మహిళలూ యువతి యువకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లిగుడి కమిటీలో స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలి - గంధం నరసింహారావు




పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి కమిటీలో కేశవాపురం – జగన్నాధపురం స్థానికులకు ప్రాతినిధ్యం ఇవ్వకుండా, సంబంధం లేని కొంతమంది వ్యక్తులతో కమిటీ నియామకం జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని కేశవాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గంధం నరసింహారావు అన్నారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో అనేక ఏళ్లుగా కీలకంగా ఉన్న స్థానికులకు గుడి కమిటీలో ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పాల్వంచ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన, కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం ఇవ్వాలని కోరారు. గతంలో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసినవారు ఇప్పుడు పార్టీలో చేరి పదవులు ఆశిస్తున్నారని, ఆలయ కమిటీలో అలాంటి వారిని తీసుకోకుండా స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నూతనంగా ప్రచారం జరుగుతున్న కమిటీని రద్దు చేసి, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడిన స్థానిక కార్యకర్తలను గుర్తించి వారికి నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా మంత్రుల ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో అజ్మీర రమేష్ నాయక్, ఉడుగుల రాము, నరేష్, బండి ఉదయ్ కుమార్, నాగేష్, శేఖర్, వెంగళరావు, రాకేష్, సతీష్, మహేష్, అరవింద్ కుమార్ పాల్గొన్నారు.

## సత్యాదేవి చిత్రపటానికి నివాళులర్పించిన పలువురు ప్రముఖులు



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండలంలోని వెంగన్నపాలెం కు చెందిన ప్రముఖ జర్నలిస్ట్ నల్లగట్ల దిలీప్ కుమార్ మాతృమూర్తి సత్యాదేవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం సత్యాదేవి దశదిన కార్యక్రమాన్ని వారి నివాసంలో నిర్వహించారు. పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. సత్యాదేవి కుమారుడు దిలీప్ ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నవీన్ రాథోడ్, జూలూరుపాడు మండల వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు ఉరిమెళ్ల పూర్ణచంద్రరావు, తెలంగాణ ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, వందనపు సత్యనారాయణ, రిటైర్డ్ సీఐ సుబ్బారావు,రోకటి సురేష్, రామిశెట్టి రాంబాబు, కొమ్మినేని నాగేశ్వరావు, జనార్దన్,అచ్యుతరావు, మాజీ వైస్ ఎంపీపీ కోడెం సీతకుమారి, కుదురుపాక నిర్మల, మోదుగు ప్రభాకర్, ఆదాం,షేక్ సిద్దిఖ్, బాపట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# యువత పోరాటాలకు సిద్ధమవ్వాలి

### ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ననబాల రామకృష్ణ పిలుపు



**ఖమ్మం రూరల్ సూర్య న్యూస్ :** భారతదేశ వెన్నుముకైన యువత పట్ల ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై పోరాటాలకు సిద్ధమవ్వాలని (ఏఐవైఎఫ్) అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నన బాల రామకృష్ణ యువతకు పిలుపునిచ్చారు. జిల్లా యువజన సంఘం ఇచ్చిన పిలుపుమేరకు ఖమ్మం రూరల్ మండలంలోని గూడూరు పాడు గ్రామంలో గ్రామ గ్రామానికి ఏఐవైఎఫ్ కార్యక్రమాన్ని బండి ఉపేందర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో రామకృష్ణ మాట్లాడారు... పాలకులు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ యువత మేధో శక్తిని కార్పోరేటుకు అమ్ముకుంటున్నారని విమర్శించారు. నిరుద్యోగ సమస్యతో అనేక సవాళ్లతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత పోరాటాలతోనే బ్రిటిష్ చర నుంచి విముక్తి లభించిందని మరల అవే పోరాటాలు శరణ్య మార్గాలుగా కనిపిస్తున్నాయన్నారు. అందుకనే గ్రామ గ్రామాన ఏవైఎఫ్ కార్యక్రమాన్ని చేపట్టి యువతను చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, అధ్యక్షుడు ఉసికల రవి, యువజన సంఘం నాయకుడు మామిడాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఆర్.ఎస్. పై అవగాహన సమావేశం... జిల్లా రిజిస్ట్రార్ రవీందర్ రావు

**ఖమ్మం, మార్చి -9 :** స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశానుసారం ఎల్.ఆర్.ఎస్. ను అనుసరించి రిజిస్ట్రేషన్ లకు సంబంధించిన విధివిధానాలపై అవగాహనకు నేడు (సోమవారం) స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా రిజిస్ట్రార్ ఎం. రవీందర్ రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సమావేశం సోమవారం ఉదయం 9.00 గంటల నుండి చేపడుతున్నట్లు, ఇట్టి సమావేశంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వెంచర్ల యజమానులు, ప్లాట్ల యజమానులు, దస్తావేజు లేఖరులు హాజరుకావాలని జిల్లా రిజిస్ట్రార్ అన్నారు. ఈ సమావేశంలో రిజిస్ట్రేషన్ శాఖకు చెందిన అధికారులు పాల్గొని ఎల్.ఆర్.ఎస్. పై పూర్తి అవగాహన కల్పిస్తారని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రిజిస్ట్రార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాల లో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** స్థానిక ద్వారకాపురి కాలనీ 7వ రోడ్ లో నూతనంగా నిర్మించిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుక జామున ఆలయంలో అర్చకుల వేదమంత్రాలు, మేళతాళాల మధ్య శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి విగ్రహం తో పాటు, గరుడమంతుడు, ఆంజనేయస్వామి, గణపతి, ద్వార పాలకులు, ధ్వజస్తంభం, ఆలయ శిఖర కలశాలను ప్రతిష్టించారు. ఈ ప్రతిష్ట వేడుకల్లో కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయం ప్రతిష్టకు సత్తుపల్లి తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి దర్శనానికి పోటెత్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ బాధ్యులు రాగాల చంద్రారెడ్డి, ద్రోణం రాజు మల్లికార్జున శర్మ, వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి జలాల రాకతో ఆనందం వ్యక్తం చేసిన రైతులు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** ఆదివారం నాడు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా వేంసూరు మండలానికి చేరాయి. ఈ తరుణంలో తమ ప్రాంతానికి చేరుకున్న గోదావరి జలాలను చూసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ,వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు,రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం ముఖ్యమంత్రి,జిల్లా మంత్రులకు, సత్తుపల్లి శాసనసభ్యురాల చిత్రపటాలకు రైతులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# సీతంపేట గుడికి 'గంట'ను అంద చేసిన సాయి గణేష్ నగర్ వాసవి క్లబ్



**ఖమ్మం సూర్య న్యూస్ :** ఆదివారం వాసవి క్లబ్, సాయి గణేష్ నగర్ అధ్యక్షులు విశ్వనాథం ఆధ్వర్యంలో సీతంపేట గ్రామంలోని, గజగిరి లక్ష్మీనరసింహ స్వామి పానకాల స్వామి దేవాలయం లో, పదివేల రూపాయల విలువైన గుడిగంట ను స్వామివారి ఏర్పాటు చేయడమైనది. మరియు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా 30 మంది మహిళలకు శాలువాలతో సన్మానించి నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వాసవి శివాలయం క్లబ్ ఆధ్వర్యంలో అయిదుగురు మహిళ లకు శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు సుగ్గాలా శ్రీహరి, కార్యదర్శి కొదుమూరి భద్రయ్య, కోశాధికారి వల్లాల యుగంధర్ లు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంనకు అతిథులుగా అంతర్జాతీయ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ కడవెండి శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు, ఇంటర్నేషనల్ డైరెక్టర్ గుమ్మడవల్లి శ్రీనివాస్, క్యాబినెట్ సెక్రటరీ గోళ్ల రాధాకృష్ణమూర్తి, వైస్ గవర్నర్ మాశెట్టి వరప్రసాద్, డిస్టిక్ ఆఫీసర్ బచ్చు వంశీకృష్ణ, రీజియన్ చైర్మన్ కొత్తూరు రమేష్, పాస్ట్ జోన్ చైర్మన్ తెలుకుంట్ల ఓంకార్, క్లబ్ సెక్రటరీ డోకుపర్తి నాగేశ్వర రావు, తేలుకుంట్ల పురుషోత్తం, గ్రామ సర్పంచ్, దేవాలయ ధర్మకర్త, నాగులవంచ గ్రామ ప్రజలు, సీతంపేట గ్రామ ప్రజలు, మహిళా మణులు, క్లబ్ కోశాధికారి తెలుకుంట శ్రీనివాస్, గన్నవరపు శ్రీనివాస్, బుర్లె పుల్లారావు, ఉటూరి నరసింహారావు, సుగ్గల శ్రీహరి, తేలుకుంట్ల విజయకుమార్, కిషోర్, నకిరికంటి శంకర్రావు, కుమ్మరిగొంటి శ్రీనివాస్ రావు, రంగా వీరభద్రరావు, అరవిందు, ఇంకా వాసవి క్లబ్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# నోముల నివాసం ప్రాంగణంలో మహిళా దినోత్సవం కార్యక్రమం



**ఖమ్మం ,సూర్య టౌన్ న్యూస్ :** వి సి గ్రేటర్ ఖమ్మం క్లబ్ అధ్యక్షులు నోముల వెంకటేశ్వరరావు నివాస ప్రాంగణమునందు శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా అంగన్వాడి టీచర్లను వివిధ రంగాలలో నిష్ణాతులైన మహిళామూర్తులను సన్మానించడం జరిగింది. ఈ సభకు క్లబ్ అధ్యక్షులు నోముల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా విసిఐ అడిషనల్ ట్రెజరర్ ఎర్రం సుజాత ఛీఫ్ గెస్ట్ ,మరియు గెస్ట్ ఆఫ్ హానర్ కడవెండి శ్రీనివాస్ , కొత్త వెంకటేశ్వర రావు గవర్నర్ వి 106 ఏ, క్యాబినెట్ సెక్రటరీ గొల్ల రాధాకృష్ణ , వైస్ గవర్నర్ మాశెట్టి వరప్రసాద్, రీజినల్ సెక్రటరీ బూర్ల పుల్లారావు, జెడ్సి వేమిశెట్టి మోహన్ దాస్, క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ కొంకిమళ్ళ మృత్యుంజయరావు, క్లబ్ సభ్యులు దేవరశెట్టి భాస్కర్ రావు, వెల్లంపల్లి వెంకట సుబ్బారావు బూర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. మహిళా మణులకు సన్మానం అనంతరం అవార్డుల బహుకరణ, అల్పాహార విందు ఏర్పాటు చేయడం జరిగింది. సన్మాన గ్రహీతలు నాగ భవాని టేకులపల్లి ఎమ్మార్వో , కె ప్రత్యూష , జోనల్ ఆఫీసర్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ, కమ్మర్తపు శ్రీలక్ష్మి ఎస్బిఐ చీఫ్ మేనేజర్, పొలిశెట్టి పద్మావతి న్యాయవాది, ఎర్రం సుజాత మరియు అంగన్వాడీ టీచర్లు పి జానకి, బి విజయ కుమారి ,కే సృజన ,కే లక్ష్మీకాంతం, ఎన్ ఉమాదేవి, ఎన్ జయలక్ష్మి మరియు సిహెచ్ విజయలక్ష్మి సూపర్వైజర్ లు పురస్కారాలను పొందారు.

# సింగరేణి శైలో బంకర్ కాలుష్యంతో మరో ప్రాణం బలి

### నెల రోజులుగా నిరసన తెలుపుతున్న స్పందించని సింగరేణి అధికారులు

### ప్రజా క్షేమం పట్టని ప్రభుత్వాలు





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** కాలుష్యంలో చిక్కుకున్నాము కాపాడండి అంటూ నెల రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న సింగరేణి అధికారులలో చలనం లేదని మండల పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి శైలో బంకర్ కాలుష్యంతో తనకు ప్రాణహాని ఉన్నదని సెల్ఫీ వీడియోలో ఆవేదన వ్యక్తం చేసి మరణించిన బుర్ర తుకారం (36సం") మరణాన్ని కాలనీవాసులు మరువక మునిపే గత శుక్రవారం పిల్లి లక్ష్మీనారాయణ(47సం") ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ శ్వాసకోశ వ్యాధితో మృత్యువాత పడ్డాడు. కాలనీలో ఘటన జరిగి రెండు రోజులు గడవక మునుపే ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్, క్యాన్సర్ వ్యాధితో రామాల బుజ్జి బాబు (39 సం) అనే యువకుడు ఆదివారం ఉదయం 7 గంటల ప్రాంతంలో మరణించాడు. మరణించిన ముగ్గురు వ్యక్తులు 50 సంవత్సరాల లోపు వారు కావడంతో కాలనీలో ఆందోళన మొదలైంది. అంబేద్కర్ నగర్ కాలనీలో వరస మరణాలతో దారుణం జరుగుతున్న జిల్లా ముగ్గురు మంత్రులు స్పందించకపోవడం స్థానికులలో కలకలం రేపుతుంది. అంబేద్కర్ నగర్ కాలనీకి 90 మీటర్ల దూరంలో కాలుష్యం వెదజల్లే శైలో బంకర్ నిర్మాణానికి సింగరేణి యాజమాన్యం, గత ప్రజా పాలకుల వైఫల్యమే కారణమని జరిగిన తప్పిదానికి సామాన్య ప్రజల ప్రాణాలు బలి తీసుకోవడం సరికాదని, తక్షణమే ప్రజా ప్రభుత్వం స్పందించి అంబేద్కర్ నగర్ కాలనీకి పునరావ సంకల్పించి తమ ప్రాణాలను రక్షించాలని వేడుకుంటున్నారు. నెల రోజులుగా ప్రభుత్వానికి సహకరిస్తూ రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న ప్రజా నాయకులలో ఎటువంటి స్పందన లేదని అంబేద్కర్ నగర్ కాలనీకి శాశ్వత పరిష్కారం చూపకపోతే సింగరేణి ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు.

## శ్రీ అంకమ్మ తల్లి అక్కమ్మ పేరంటాల రామలింగేశ్వర స్వామి తిరుణాళ్ళ మహోత్సవం





**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-** మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ అంకమ్మ, అక్కమ్మ పేరంటాల రామలింగయ్య స్వామి తిరుణాళ్ళ మహోత్సవం సోమవారం సాయంత్రం నుండి అమ్మవారి ఊరేగింపుతో ప్రారంభమవుతుందని వంశ పారంపర్య పూజారి వేమిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగాకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తిరుణాళ్ళ మహోత్సవ సందర్భంగా రెండు రాష్ట్రాల స్థాయి అనగా తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రస్థాయిలో న్యూ జూనియర్ ఎడ్ల పూటీ పందాలు, సీనియర్ ఎడ్లపూటి పందాలు,గొర్రె పొట్టేలు పందాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 10, మార్చి 2025

## రూ.3 లక్షల ఎల్బీసీ అందజేత



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండలం లోని గువ్వలగూడెం గ్రామానికి చెందిన షేక్ అక్బర్ శస్త్ర చికిత్స కోసం రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారస్ మేరకు మంజూరైన రూ.3 లక్షల ను మంజూరు చేశారు.ఈ మేరకు ఆదివారం క్యాంపు కార్యాలయం లో మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్రెడ్డి చేతుల మీదుగా బాధితుడు కు రూ.3 లక్షల విలువైన ఎల్వోసీ పత్రం ను అందించారు.ఈ సందర్భంగా బాధితుడు మంత్రికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి అధ్యయనోత్సవాలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ రాజగోపాలస్వామి దేవస్థానంలో సోమవారం నుంచి వార్షిక అధ్యనోత్సవ సహిత, బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు దేవాలయం అర్చకులు ముదుంబ రామానుజాచార్యులు తెలిపారు. ఆదివారం దేవాలయం ల ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేవాలయంలో ఈ నెల 10 నుంచి 15 వరకు బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు.14 వ తేది రాత్రి 7 గంటలకు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ రాజగోపాలస్వామి తిరుకళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేవాలయం ఈవో కె.శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.కావునా భక్తులందరూ పాల్గొని బ్రహ్మోత్సవాలను తిలకించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.ఈ విలేకర్ల సమావేశంలో -దేవాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఓనీల వేడుకలో చిన్నారులను ఆశీర్వదించిన మానుకొండ రాధా కిషోర్



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్ :** మార్చి 9 రఘునాథపాలెం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు వేపకుంట్ల అర్వికట్ల ప్రేమ్ కుమార్ కావ్య దంపతుల కుమార్తెల ఓణీల వేడుక కార్యక్రమానికి విచ్చేసి ఆశీర్వదించిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బానోత్ దీప్లా నాయక్, వేపకుంట గ్రామ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల శ్రీనివాసరావు, బుక్య భాషా, బండి నాగేశ్వరరావు, బోయినపల్లి లక్ష్మణ్ గౌడ్, డి నాగేశ్వరరావు, గుణగంటి రామారావు, అరవికట్ల సుధీర్ తదితరులు పాల్గొన్నారు

## మహిళలు స్వశక్తితో ఎదగాలి

### ఐఎంసీ ప్రెసిడెంట్ స్టార్ అసోసియేట్ ఎం శ్రీనివాసరావు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** మహిళలు స్వశక్తితో ఎదగాలని, అన్ని రంగాల్లో రాణించాలని ఐఎంసీ ప్రెసిడెంట్ స్టార్ అసోసియేట్ ఎం. శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఖమ్మం పట్టణంలోని కుంచపర్తి మెగా ఆయుర్వేదిక్ అండ్ ఆర్గానిక్ స్టోర్స్ లో ( మెగా ఆయుర్వేదిక్ కేంద్ర) అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఐఎంసీ సూపర్ స్టార్ మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ స్టార్ అసోసియేట్ ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఎదుగుదల కోసం పాటుపడుతున్నారన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, కుటుంబాలను సైతం పోషించుకునే స్థాయికి ఎదుగుతున్నారని పేర్కొన్నారు. మహిళలు స్వయంకృషి పట్టుదలతో ఉన్న స్థితికి చేరుకొని పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రపంచంలో ఒకరోజును మహిళలు కేటాయించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంసీ అంబాసిడర్ స్టార్ అనసూరి శ్రీనివాసరావు, ఐఎంసీ చైర్మన్ స్టార్ లు నాగా చారి, కోటేశ్వరరావు, గెస్ట్ స్పీకర్ రమణ, స్టోర్ నిర్వాహకులు కుంచపర్తి రామారావు (రాము), స్టోర్ మేనేజర్ హేమ సుందర్ రెడ్డి, ఐఎంసీ సూపర్ స్టార్ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు మహారాణులకు మహిళ స్త్రీ శక్తి అవార్డ్స్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) :** ఖమ్మం నగరంలో వైరా రోడ్ లో గల పసుమర్తి ఫంక్షన్ హాల్ లో ఖమ్మం పౌర సమితి , మహాత్మా గాంధీ ఫౌండేషన్ , పులిపాటి నగర్ వాసవి క్లబ్ , పులిపాటి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 18 మంది మహిళా మనులకు శ్రీశక్తి అవార్డు ప్రదానం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవాగుల సంపన్నుడు , పౌర సమితి అధ్యక్షులు పులిపాటి ప్రసాద్ పాల్గొని గత పది సంవత్సరాల నుండి అనేక రంగాల్లో ఉద్యోగాలు చేస్తున్న మహిళలను గుర్తించి సేవా అవార్డులు అందిస్తు శాలువతో సత్కరించి మాట్లాడారు . ఖమ్మం జిల్లాలోని కనివిని ఎరుగని రీతిలో కార్యక్రమం జరిగిందని , ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించామని , విభిన్న అన్ని రంగాల్లో సేవా భావంతో... పనిచేస్తున్న మహిళలు ను సత్కారించటం సంతోషం అని తెలియజేశారు . పౌరసమితి ఇలాంటి కార్యక్రమాలు చేయటానికి ముందు ఉంటుంది అని అన్నారు . ఈ కార్యక్రమం లో పౌరసమితి షేక్ ఖాసీమ్ , వరప్రసాద్ , బొగ్గవరపు సతీష్ , పసుమర్తి శ్రీనివాస్ , తెలంగాణ రాష్ట్రలి ఆర్యవైశ్య సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీకాంత్ ,కొల్లూరు కృష్ణమూర్తి , పద్మజరెడ్డి , శ్రీ కళ రెడ్డి , గుమ్మడవెల్లి శ్రీనివాస్ , పలువురు ప్రముఖులు , మరియు పులిపాటి పారా , మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ , స్టాఫ్ అండ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు .

## ఫ్యూచరిస్టిక్ గ్లోబల్ఎడ్యుకేషన్ - బియాండ్ బౌండరీస్ పై జె.డి. లక్ష్మీనారాయణ అవగాహన సదస్సు

### ఉన్నత విద్యా ప్రమాణాలకు నెలవు శ్రీ చైతన్య గ్లోబల్ క్యాంపస్. విశ్రాంత సీ.బి.ఐ జాయింట్ డైరెక్టర్ వి.వి లక్ష్మీనారాయణ





**సూర్యప్రతిని ఖమ్మం :** స్థానిక పుట్టకోటలో శ్రీ చైతన్య గ్లోబల్ క్యాంపస్ నందు శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఫ్యూచరిస్టిక్ గ్లోబల్ ఎడ్యుకేషన్ - బియాండ్ బౌండరీస్ అనే అంశంపై ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సి.బి.ఐ డైరెక్టర్ వి.వి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. కృత్రిమ మేధా నేటి విద్యా వ్యవస్థకి సమాజానికి ఏ విధంగా దోహదపడుతుందో తెలియజేస్తూ, దాని వలన కలిగే పరిణామాలను ప్రస్తావిస్తూ, ఈ అంతర్జాతీయ విద్యా ప్రమాణాల ద్వారా నేటి తరం విద్యార్థులు వారి లక్ష్యాలను సునాయసంగా ఏ విధంగా అధికమిస్తున్నారో తెలియజేశారు. ప్రస్తుత మారుతున్న విద్యా ప్రమాణాలకు అనుగుణంగా సీ.బీ.ఎస్.ఈ ఐ.జి.సి.ఎస్.ఈ. కేంబ్రిడ్జ్ గ్లోబల్ ఎక్స్పోజర్ కోసం విద్యార్థులకు అంతర్జాతీయ విద్యను అందించడానికి ఏర్పాటు చేసిన శ్రీ చైతన్య గ్లోబల్ క్యాంపస్ ఎంతగానో ఉపకరిస్తుందని, ఈ క్యాంపస్ లో ఏర్పాటు చేసిన ప్రతి అంశాన్ని, విద్యార్థులను సూక్ష్మంగా పరిశీలించానని, ఇలాంటి ఉన్నత విద్యా ప్రమాణాలతో మరియు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే పాఠశాలను నిర్మించిన చేసిన తెలంగాణ శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్లంపాటి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకత మేదో ఉత్సకత ప్రేరేపించడం ద్వారా అంతర్గత క్రమశిక్షణ మరియు అవగాహన రెండింటిని అభివృద్ధి పరచటంతో పాటు, పోటీ ప్రపంచంలోని సవాలను ఎదుర్కొనేందుకు విద్యార్థుల విజయాన్ని నిర్ధారించడానికి ఒక అసాధారణమైన అభ్యసన శైలిని మేము ప్రవేశపెట్టిన ఫీచర్ పాత్ వేస్ సృష్టిస్తుందని ఆయన తెలిపారు. పాఠశాలల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ ఫ్యూచర్ పాత్ వేస్ ఆరు మార్గాలతో 21వ శతాబ్దపు నాయకులుగా ఉండేందుకు క్రక్స్, కంపానియన్, ఎన్విచ్మెంట్, ప్రిపరేటరీ, లీడర్షిప్, ప్రావీణ్యతతో రూపొందించబడుతుందని, ఇది విద్యార్థులను అన్ని రంగాలలో నిష్ణాతులుగా తీర్చిదిద్దడానికి ఉపయోగంగా ఉంటుందని ఆమె తెలిపారు.కార్యక్రమంలో విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏ. జి. యంలు, కోఆర్డినేటర్లు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు,

## శ్రీ విద్యానికేతన్ లో 'అంతర్జాతీయ మహిళా దినోత్సవ' వేడుకలు



### సైన్స్ ఎక్స్పో , ఫుడ్ ఫెస్టివల్ లతో అలరించిన విద్యార్థులు



**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్ :** మహిళా దినోత్సవం సందర్భంగా ఖమ్మం కరుణగిరి టిఎన్జివోస్ కాలనీలోని శ్రీ విద్యానికేతన్ స్కూల్ లో నిర్వహించిన సైన్స్ ఎక్స్పో, ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్కూల్ డైరెక్టర్ సత్యనారాయణ యాదవ్ , ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి , విద్యార్థిని విద్యార్థుల తల్లులు హాజరై పిల్లలు తయారు చేసిన సైన్స్ పరికరాలను , ప్రదర్శనకు ఉంచిన వివిధ రకాల ఇంటి తయారీ వంటకాలను సందర్శించారు . అనంతరం స్కూల్ డైరెక్టర్ , ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ పిల్లల్ని సమాజానికి ఉపయోగకరంగా రూపొందించడంలో తల్లుల అమూల్యమైన పాత్ర పట్ల ప్రశంసలు కురిపించారు . ముఖ్యంగా ఈ కార్యక్రమంలో తమ సొంత పిల్లలు వారి తల్లులను సత్కరించి , పాదాలు కడిగి ఆశీర్వచనాలు తీసుకోవడం భావోద్వేగభరితంగా సాగింది . తమ పిల్లలతో తల్లులు సరదా ఆటలు ఆడి బహుమతులు గెలుచుకున్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని సమస్యలను కనుగొని వాటికి పరిష్కార మార్గాలు చూపడానికి ఇలాంటి సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని , అలాగే విద్యార్థులు తమలోని సృజనాత్మకత , శాస్త్రీయ నైపుణ్యాల్ని పెంపొందించుకోగలుగుతారని వారన్నారు . పాఠాలలోని అనువర్తనాలను సులువుగా అర్థం అయ్యేలా తమ ప్రయోగాలతో చూపించడం ఎంతో గొప్ప విష్యం అని వారు కొనియాడారు . అనంతరం స్కూల్ ఉపాధ్యాయుల సరదా ఆటపాటలు , సన్మాన కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ షెహన , తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు , ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు .





# ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# లక్కినేని పరామర్శించిన రేగా కాంతారావు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** నకిలీ విత్తనాల కేసులో బేలు పై విడుదలైన బేతంపూడి సొసైటీ చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు లక్కినేని సురేందర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా రేగ టేకులపల్లి లో నివసిస్తున్న లక్కినేని నివాస గృహానికి వెళ్లి ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండదండగా ఉంటుందని అదేవిధంగా, 40 సంవత్సరాల మీ ప్రజా సేవ దృక్పథం అనిర్వచనీయమైనదని, పార్టీ కార్యకర్తలు, అధినాయకత్వం ఎప్పుడు అండగా ఉంటామని రేగా కాంతారావు ధైర్యం ఇచ్చారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి, టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ నాయకత్వంలో మనందరం ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు వరప్రసాద్ గౌడ్, ఉపాధ్యక్షులు చీమల సత్యనారాయణ,జయరాజ్, శ్యామ్, ఆర్కే వంశీ, సురేష్ ,నాగేశ్వరరావు ,పూజారి వెంకట్ తదితరులు ఉన్నారు.

# ద్విచక్ర వాహనం చెట్టుకు ఢీకొని ఒకరు మృతి మరొకరు గాయాలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్ ) –** టేకులపల్లి మండలం బోడు గ్రామానికి వెళ్లే రహదారిలోని పెద్దమ్మ తల్లి గుడి సమీపంలోని మూలమలుపు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. ప్రమాద సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన జోగ వంశీ, పొడుగు ప్రవీణ్ అనే యువకులు పల్సర్ ద్విచక్ర వాహనంపై వేగంగా వెళుతూ పెద్దమ్మ గుడి, తుమ్మలచెలక గ్రామాల మధ్యలోని మూలమూలుపు వద్ద చెట్టును ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు అవ్వగా, మార్గంలో వెళ్లే ప్రయాణికులు గుర్తించి ఆటోలో మొదట మండలంలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ఉసిరికాయలపల్లకి చెందిన జోగ వంశీ చికిత్స పొందుతూ మృతి చెందాడు. గాయాల పాలైన కొడుకు ప్రవీణ్ పరిస్థితి విషమంగా ఉంది. టేకులపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# భట్టి నికలిసిన విద్యుత్ ఎస్ సి



**సూర్యా ప్రతినిధి, ఖమ్మం :** విద్యుత్ శాఖ జిల్లా అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన , ఇనుగుర్తి శ్రీనివాసాచారి, మర్యాదపూర్వకముగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ని హైదరాబాద్ నివాసంలో కలసి జిల్లాలోని విద్యుత్ సరఫరా పరిస్థితిని మరియు వివిధ పనుల పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా, మంత్రి జిల్లాలో, నియోజకవర్గాల వారీగా ఇప్పటికే గుర్తించిన సోలార్ విలేజెస్ సర్వే పూర్తి చేసి వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటికే మంజూరి అయినటువంటి కొత్త 33/11 కె.వి. సబ్ స్టేషన్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని మరియు రాబోయే ఆర్థిక సంవత్సరానికి ప్రణాళిక చేసిన 33/11 కేవీ సబ్ స్టేషన్ల మంజూరి తీసుకోవాలని ఆదేశించారు. ఎం. శ్రీనివాసరావు , డివిజనల్ ఇంజనీర్, ఎలక్ట్రికల్, వైరా కూడా వెంట ఉన్నారు....

# ఈ నెల 24 నుండి వేంకటేశ్వరస్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం

### ప్రచార రథం ప్రారంభం



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** పట్టణపరిధిలోని శ్రీనివాసకాలనీ శ్రీనివాసగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం (గుట్ట) ఈ నెల 24 నుండి 27 వరకు వార్షిక కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా ఈనెల 25వ తేదిన జరుగు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ విశేషాన్ని జిల్లా నలుమూలాల తెలియజేయుటకు ప్రచార రథంను ఆలయ ప్రధాన అర్చకులు తోలేటి నగేష్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. అనంతరం ప్రముఖులు కొత్త వెంకటేశ్వర్లు, కెటిపియస్–7వ దశ ఛీఫ్ ఇంజనీర్ శ్రీనివాసబాబు, పాల్వంచ పట్టణ వైద్యులు డాక్టర్ బిక్కసాని సుధాకర్ చేతుల మీదుగా ఆదివారం ప్రచార రథంకు జెండా ఊపి ప్రచార రథంను ప్రారంభించగా, పాల్వంచ పట్టణ వైద్యులు డా|| సునీల్ కుమార్ చేతుల మీదుగా వాయిస్ ఓవర్ విడుదల చేసారు. అదే విధంగా భక్తుల సహాయ సహకారాలతో సుమారు రూ 5 లక్షలతో భక్తుల సౌకర్యార్థం పురుషులకు, స్త్రీలకు 5 బాత్రూమ్స్ నిర్మాణం చేపట్టడం వాటిని భక్తులకు అందుబాటులోకి తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తసమాజ మండలి అధ్యక్షులు ఆరుట్ల లక్ష్మణా చార్యులు, ప్రధాన కార్యదర్శి ధర్మపురి రాము, సమన్వయకర్త ఊకె భద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి రామకృష్ణ, కోశాధికారి తాటికొండ శ్రీలత, సలహ మండలి సభ్యులు వంకదారు నర్సింహాకుమార్, మిట్టపల్లి నర్సింహారావు, కంచాల వెంకటేశ్వరరావు, బండి వెంకటేశ్వర్లు, కిలారు పురుషోత్తం, మేదరమెట్ల శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు బండి నారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏటుకూరి నరేష్, ప్రచార కార్యదర్శి జిన్నె రమేష్, సేవాదళ్ ఆర్గనైజర్ బండి రాంజీ అంబేద్కర్, ధనుకోటి వెంకీ, కార్యదర్శులు గడ్డం వెంకట సుబ్బయ్య, చనుమోలు శ్రీనివాసరావు, కనగాల శ్రీనివాసరావు, పట్టణ ప్రముఖులు పొందూరు నరిసింహారావు, లింగా రమేష్ భక్త సమాజ మండలి కార్యవర్గ సభ్యులు, మహిళా కమిటి సభ్యులు, సేవాదళ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశంలో ఎగురుతున్న చేపలు

### అంతా మా ఇష్టం అంటున్న చేపల సొసైటీ వారు







**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** ఈ మధ్యకాలంలో బర్డ్ ఫ్లూ కారణంగా ప్రజలకు చికెన్ తినవద్దు అని ప్రభుత్వం వారు తెలియజేసిన తరుణంలో ఇదే అదునుగా మారి చేపలకు పక్షుల వలె రెక్కలు వచ్చిన విధంగా ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు రేట్లను అధికంగా అమ్ముతూ ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నారు. ఆదివారం మండల పరిధిలోని బేతుపల్లి గంగారంలో గల బేతుపల్లి చెరువులో సా సైటీ బాధ్యులు చేపలు పడుతున్నారన్న విషయాన్ని తెలుసుకున్న మాం సం ప్రియులు సుమారు 10, 15 కిలోమీటర్ల దూరం నుండి ద్విచక్ర వాహనాలు, కార్లతో చెరువు వద్దకు భారీగా చేరుకున్నారు. మాంసం ప్రియుల ఉత్సాహాన్ని గుర్తించిన సొసైటీలోని పెద్దలు చేపల రేట్లు ఒక్క సారిగా పెంచి అందినకాడికి స్వాహా చేస్తున్నారని మాంసం ప్రియులు మండిపడ్డారు. తాజా చేపలు దొరకటమే కాకుండా చెరువు వద్దనైతే దళారి వ్యవస్థ ఉండకుండా తక్కువ ధరకు వస్తాయని ఆశతో మధ్య తర గతి ప్రజలం చెరువు వద్దకు వచ్చామని తీరా ఇక్కడికి వచ్చిన అనంతరం దళారీల వద్ద దొరికిన మాదిరిగానే కేజీ రూ. 140 విక్రయించడం విస్మ యాన్ని కలిగిస్తుందని పేరు చెప్పని ఓ మాంసం ప్రియుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇంటి వద్దకు వచ్చే చేపల విక్రయం దారులు కేజీ రూ. 160కి అందిస్తున్నారని, చెరువు వద్దకు వస్తున్న మాంసం ప్రియులకు దళారులకు ఇచ్చినట్లు రేట్లు పెంచి ఇవ్వడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. మధ్యతరగతి కుటుంబాలపై ఈ ధరలు ప్రభావం చూపుతున్నాయి. మొత్తానికి కోడికి వచ్చిన రోగానికి మాంస ప్రియుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. ఇప్పటికైనా మత్స్యశాఖ వారు కలగచేసుకుని సొసైటీల ఆధ్వర్యంలో నడుస్తున్న చెరువులు వద్ద ధరలు మాంసం ప్రియులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఖమ్మం జిల్లా దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**ఖమ్మం మేజర్ సూర్య న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు పమ్మి అనిత అధ్యక్షతన ఓ ప్రైవేట్ ఫంక్షన్ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దిశ ఫౌండర్ అండ్ చైర్మన్ బీవీ రాజు హాజరు కాగా దిశా కమిటీ సభ్యులందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని అంగన్వాడీ టీచర్లకు ఆశా వర్కర్లకు సన్మానం చేశారు . స్థానికంగా ఉన్నటువంటి పేద మహిళా కుటుంబాలకు చీరల పంపిణీ కార్యక్రమం అలాగే వారికి ఆహారాన్ని అందించడం జరిగింది . ఈ సందర్భంగా అధ్యక్షురాలు పమ్మి అనిత మాట్లాడుతూ స్థానిక సమస్యల గురించి అలాగే మహిళల యొక్క స్వావలంబన వారి పరిరక్షణ గురించి వివరించారు . ప్రతి మహిళ ఒక శక్తిగా రూపాంతరం చేయాల్సిందిగా ఈ కార్యక్రమంలో ఆమె పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో దిశా కమిటీ జనరల్ సెక్రెటరీ ఫణి కుమారి , సుష్మశాలిని , బిందు , సుజాత , స్వప్న , మధుమాల , శ్రీదేవి , ఉమా , విజయ , షాహిన్ కమిటీ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేశారు .

# శ్రీ పూజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఆధ్వర్యంలో నర్సులకు, ఆయాలకు మెమొంటోలు శాలువాలతో సన్మానం



ఖమ్మం నగరంలో శ్రీ పూజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఘనంగా ఉమెన్స్ డే వేడుకలు జరిగాయి . హాస్పిటల్ మేనేజ్మెంట్ మరియు డాక్టర్ చిత్రా బాబురావు దంపతులు హాస్పటల్ మహిళా స్టాఫ్ కి శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం కేక్ కట్ చేసి నర్సులకు , ఆయాలకు మెమొంటోలు శాలువాలతో సన్మానించినారు . ఈ కార్యక్రమంలో సత్యవతి , రాధా , సరూప , అలివేలు , అప్రోజా , సంధ్య , నాగరాణి , జాస్మిన్ తదితరులు పాల్గొన్నారు .

## నిజమైన ఘనమైన జీవిత చరిత్ర చావా సినిమా... దేవకి వాసుదేవ రావు





**ఖమ్మం మేజర్ సూర్య న్యూస్ :** ఖమ్మం పట్టణంలో ఆదివారం వినోద థియేటర్ లో శ్రీశ్రీశ్రీ చత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా తీసిన చావ సినిమాను ఫ్రీ షో ను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశ ప్రజలందరూ ముఖ్యంగా యువత చావా సినిమాను కచ్చితంగా చూడాల్సిందిగా కోరారు . చావా సినిమా ద్వారా నాటి నిజమైన ఘనమైన చరిత్రను ప్రజల ముందుకు తీసుకు వచ్చినటువంటి చావా సినిమా బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . నాడు హిందువుల పైన దాడులను చూసి నాటి మొగల్ రాజులను ఎదిరించి నిలిచిన గెరిల్లా యోధుడు శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజు అని కొనియాడారు . వారు చేసిన పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని చిన్ననాటి నుండే తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ.. శివాజీ మరణ అనంతరం తండ్రికి తగ్గ తనయుడిగా శత్రువుల గుండెల్లో అగ్గి రగిలించిన శంభాజీ మహారాజ్ . వారి చరిత్ర నేటి యువత ప్రతి ఒక్కరూ చూసి... దేశం కోసం ధర్మం కోసం వారు ఎంతటి త్యాగానికైనా కూడా వెనకాడని వారి ధైర్య సాహసాలను చూడడమే కాదు... వారు ఆలోచించినట్టుగా దేశం కోసం ధర్మం కోసం మనం ఎందుకు ఆలోచించకూడదు అని ప్రశ్న ప్రతి ఒక్కరు వేసుకోవాలని అన్నారు . చత్రపతి శంభాజీ మహారాజ్ ని మొగలులు చిత్రహింసలకు గురి చేసినప్పటికీ కూడా వారికి ఏ మాత్రం తలగకుండా నిలిచిన గొప్ప యోధుడు శంభాజీ మహారాజ్... శత్రువులే ఆశ్చర్యపడే విధంగా పుడితే శంబాజీ మహరాజ్ లాంటి ఒక్క కొడుకు పుట్టాలి అనే విధంగా నిలిచారు . నేడు హిందూ సంస్కృతి , సాంప్రదాయాల పైన ఏ విధంగా దాడులు జరుగుతున్నాయో అందరూ చూస్తూనే ఉన్నారు . ఇప్పటికైనా ఓ భారతదేశ యువతరమా.. ఈ సినిమా చూసినాక నైనా ఒక్కొక్క హిందూ యువత ఒక్కొక్క శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ , శ్రీశ్రీశ్రీ చత్రపతి శంభాజీ మహారాజుల మాదిరిగా పోరాటం చేసి మన ధర్మ రక్షణకు పాల్పడాల్సిందిగా విజ్ఞప్తి చేశారు . ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ తమ పిల్లలకి చిల్లర సినిమాలు కంటే ఇలాంటి సినిమా ఒక్కటి చూపెట్టండి వారు భవిష్యత్తులో ధర్మరక్షణకు ఏ విధంగా పాల్పడతారో ఒక్కసారి ఆలోచన చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు , హిందూ సంఘాల నాయకులు , విద్యార్థి సంఘాల నాయకులు , ప్రభుత్వ అధికారులు , పిల్లలు తదితరులు పాల్గొన్నారు .

## ఆర్యవైశ్యులకు శాసనమండలిలో స్థానాన్ని కేటాయించాలి





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) :** ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కుల" గణన "ప్రకారం అగ్రవర్ణాలలో ఆర్యవైశ్య సామాజిక వర్గం ప్రథమ స్థానంలో ఉన్నందున శాసనమండలిలో ఆర్యవైశ్యులకు ఒక స్థానాన్ని కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘ అధ్యక్షుడు సిద్ధంశెట్టి శ్రీకాంత్ వెలంపల్లి వెంకట సుబ్బారావు కొదుమూరి భద్రయ్య చేడే జనార్ధన్ లు కోరారు.సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో ఆర్యవైశ్యులు అధమ స్థానంలో ఉన్నారని ఆర్యవైశ్యులకు ఒక శాసనమండలి స్థానాన్ని కేటాయించి ఆర్యవైశ్య సామాజిక వర్గానికి న్యాయం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు సిద్దంశెట్టి శ్రీకాంత్ ఆదివారం ఓ ప్రకటనలో కోరారు.సామాజిక న్యాయ దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందని పదే పదే చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆర్యవైశ్యులకు. శాసనమండలిలో స్థానాన్ని కేటాయించి సామాజిక న్యాయ ధర్మాన్ని పాటించాలని ఆదివారం ఒక ప్రకటనలో వారు విజ్ఞప్తి చేశారు

## ఖమ్మం నియోజకవర్గంలో పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ మంత్రి పువ్వాడ..


































**ఖమ్మం సూర్య బ్యూరో :** ఖమ్మం మామిళ్ళగూడెం నందు దొడ్డపనేని సాంబశివరావు మనవరాలు స్నేహ వెడ్స్ కృష్ణ చౌదరి వివాహ వేడుకకు హాజరై వదువరులను ఆశీర్వదించారు. శ్రీ సిటీ నందు 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మా రామారావు కుమారుడు రమేష్,లక్ష్మి భార్గవి ల కుమారుడి నామకరణ వేడుకకు హాజరై ఆశీర్వదించారు. ఖమ్మం జిఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు సూరెపల్లి గదాదర్ కుమార్తె తేజశ్రీ వెడ్స్ గోపినాథ్ వివాహనికి హాజరై వదువరులను ఆశీర్వదించారు. ఖమ్మం 58వ డివిజన్ బిఆర్ఎస్ నాయకుడు ప్రముఖ గ్రానైట్ వ్యాపారి వేముల రవి ఇటీవల కంటి చికిత్స చేయిచుకున్నారు. వారి ఇంటికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం ఎన్ఎస్పి క్యాంపు మక్కా మస్జీద్ నందు జనాబ్ ముఫ్తి ఫరూక్ మదాని ఆధ్వర్యంలో ముస్లిం సోదరీమణులకు రంజాన్ పండగ సందర్భంగా నిత్యావసర సరుకులు పంపిణి చేసారు. ఖమ్మం డీస్ని హిల్స్ నందు శబరి గ్రూప్ అధినేత శ్రీహరి గోవిందరాజు కుమార్తె లక్ష్మి హారిక వెడ్స్ దుర్గా ప్రసాద్ వివాహ వేడుకకు హాజరై వదువును ఆశీర్వదించారు. రఘునాథపాలెం మండలం కోర్లబోడుతండా బిఆర్ఎస్ నాయకుడు భూక్యా శంకర్ కుమారుడు బావోసింగ్ వెడ్స్ సౌజన్య వివాహ రిసెప్షన్ కు హాజరై వదువరులను ఆశీర్వదించారు.శ్రీనాథ్ వెడ్స్ స్రవంతి వివాహ వేడుకకు హాజరై వదువరులను ఆశీర్వదించారు. రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామం నందు నాగండ్ల మాణిక్యమ్మ ,బండ్ల దామోదర్ రెడ్డి ,నాగండ్ల అచ్చుమ్మ , ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల నివాళులు అర్పించారు. రఘునాథపాలెం గ్రామం నందు గాజుల భద్రమ్మ ఇటీవల మరణించగా వారి దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఖమ్మం బీకే బజార్ గని తల్లి మరణించగా వారి నివాసానికి వెళ్ళి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మండల అధ్యక్షుడు వీరునాయక్, కార్పొరేటర్లు నాగండ్ల కోటేశ్వరరావు,బుడిగం శ్రీను,బుర్రి వెంకట్ కుమార్,శీలంశెట్టి వీరభద్రం,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్,మాజీ మార్కెట్ చైర్మన్ మద్దినేని వెంకట్ రమణ,మాజీ వైస్ ఎంపీపి గుత్తా రవి,మాజీ సర్పంచ్ మెంటం రామారావు, ప్రదీప్,దొంతు సత్యనారాయణ,శ్రీను,వల్లభనేని రామారావు, అరేంపుల వీరభద్రం, సురేష్,దయాకర్,ముత్తయ్య,మదన్,అశోక్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
సోమవారం 10, మార్చి 2025

# మనవు మార్కెట్ కలసి ప్రజల్ని పీడిస్తున్నాయి







## ప్రజా పోరాటాల పెద్దన్న రవన్న

### సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రవన్న వర్ధతి సభలో వక్తలు

దేశంలో ప్రజల్ని మనవు మార్కెట్ అనే కవల పిల్లలు కలిసి దోపిడి గురి చేస్తున్నాయని ఈ దోపిడి పీడనల కు వ్యతిరేకంగా అశేషప్రజానికం పెద్ద ఎత్తున సమరశీల పోరాటాలకు పూనుకోవాలని విద్యా పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా నాయకులు రమేష్ పట్నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రవన్న తొమ్మిదవ వర్ధంతి సభలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రజలను సంక్షేమ పథకాలకు అలవర్చి దేశ సంపదను లూటీ చేసేందుకు కార్పొరేట్ శక్తులకు పాలకులు సేవ చేస్తున్నారని. పేదలను మరింత హీనంగా మారుస్తూ సోమరిపోతులుగా చూస్తున్నారని ఆయన అన్నారు. నిజ వేతనాలు తగ్గిపోయి ధరలు మండుతూన అనేక కోట్లాదిమంది కుటుంబాలు పేదరికంలో మారిపోతుంటే మరోపక్క కార్పొరేట్ వర్గాల శత కోటీశ్వర్ల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని అన్నారు. ప్రజలకు కనీసం సౌకర్యాల కల్పన కూడా చేయటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా, వైద్యం విద్యుత్తు, సాగునీరు, తాగునీరు సేవా రంగము సంక్షేమ పథకాలు ఇవన్నీ ప్రజలకు అందించాల్సిన బాధ్యత పాలకవర్గాలపై ఉందని ఆయన అన్నారు. అనంతరం ప్రముఖ సంపాదకులు సతీష్ చందర్ మాట్లాడుతూ సమాజంలో అన్ని రంగాలను పెట్టుబడిదారీ వ్యవస్థ నియంత్రిస్తుందన్నారు. దేశంలో పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి చెందుతున్న ఈ క్రమంలో పెట్టుబడి మనువాదానికి జతకుదిరి మనవాద పాసిజం దేశంలో దూకుడుగా దూసుకొస్తుందన్నారు. మతం పేరిట అగ్ని రాజెస్తుందన్నారు. మతోన్మాదం జడలు విప్పి దేశ ప్రజలను కాల్చుకు తింటుందని దీనిని ప్రశ్నించేవారు లేకుండా చేస్తున్నారని ఆయన అన్నారు. మనువాద చాందస భావాలకు వ్యతిరేకంగా సమిష్టి సమైక్య జీవనం కోసం రైతు కూలీలు ఉద్యమించాలని ఆయన కోరారు. సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ నాయకుడు కేజీ రామచందర్ మాట్లాడుతూ రవన్న అతివాద, అవకాశవాదలకు వ్యతిరేకంగా అంతర్గత పోరటం జరిపి సరైన ప్రజాపంథా కోసం విప్లవోద్యమాన్ని సరైన దిశలో నడిపేందుకు అవసరమైన ఆంతరంగిక పోరాటాన్ని నడిపారని అన్నారు. రవన్న దృఢంగా ఈ పోరాటంలో నిలబడటం వల్లనే ప్రజా పందా మార్గం నిలబడిందని రాష్ట్రంలో మెజారిటీ ఉద్యమాన్ని రవన్న కాపాడుకొని నిలబెట్టుకోవడమే కాకుండా ఆ ఉద్యమాన్ని సంఘటితం చేసుకుంటూ రాష్ట్రంలో ప్రజాపంథాకు రాజకీయ సైదాంతిక నిర్మాణ గుర్తింపు తెచ్చారని అన్నారు. నిర్మాణ దక్షిత గల అంకితభావం నమ్మిన రాజకీయ విశ్వాసాలను అమలు చేసిన గొప్ప విప్లవకాడని ఆయన అన్నారు. మారిన సమాజ స్థితిని అర్థం చేసుకొని బోధించేవారని ఆయన గుర్తు చేశారు. ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లడం కోసం ప్రజాపందా కృషి చేస్తుందని అన్నారు. మనువాదం మతోన్మాద పాసిస్తూ అత్యంత ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో కష్టజీవులు ప్రజలు సమైక్యవయంగా బలమైన ఉద్యమాన్ని నిర్మించటమే కామ్రేడ్ రవి అన్నకు వారి ఆశ సాధనకు సరైన నిజమైన దారిలో మనువాద పాసింజర్ని ఓడించడమే ఏకైక మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కెచ్చల రంగయ్య,గుర్రం అచ్చయ్య లు అధ్యక్షత వహించగా నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రమా, గోకినపల్లి వెంకటేశ్వర్లు, చంద్ర అరుణ, నాయకులు ముద్ద బిక్షం రవన్న ట్రస్ట్ కార్యదర్శి పుసులూరి నరేందర్ ప్రసంగించారు. సభ ప్రారంభానికి ముందు వందలాదిమంది పార్టీ కార్యకర్తలు. పెవిలియన్ గ్రౌండ్ నుండి వైరా రోడ్ మీదిగా ఇల్లందు క్రాస్ రోడ్ నుండి ఎన్ ఎస్ టి రోడ్డు మీదుగా రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం అమరవీరుల స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి రవన్న ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు. కళాకారుల ఆటపాట సబిక్కులను ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు చిన్న చంద్రన్న, హన్మేశ్, ఎస్ ఎల్ పద్మ, ఆవుల వెంకటేశ్వర్లు, సివైపుల్లయ్య జి రామయ్య, మనోహర్ రాజు, కల్పన, ఆవుల అశోక్, బ%శీ%దెల. వెంకన్న కే అర్జున్ రావు, మలిదు నాగేశ్వరరావు, ఝాన్సీ శిరోమణి మంగతాయి, కమ్మ కోమటి నాగేశ్వరరావు, కొల్లేటి నాగేశ్వరరావు,ఆర్ శివలింగం లాల్మియా, కే శ్రీను, ఆజాద్, గంట శ్రీను, లలిత, శోభ, వెంకటేష్, రాకేష్, కే శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

**ఉద్యమాభినందనలతో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ.**

# ప్రజలకు సేవలందిస్తూ.. ప్రభుత్వానికి పేరు తేవాలి




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి రెవెన్యూ సంఘాల నేతలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి సమక్షంలో మంత్రిని కలిసిన సంఘాల నేతలు రెవెన్యూ ఉద్యోగులు కష్టపడి పని చేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికే భూ భారతిని త్వరలోనే అందుబాటులోకి తెస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో పని చేసేందుకు కొత్తగా 10,954 జీపీఓ, కొత్త డివిజన్లు, మండలాలకు 361 పోస్టులు, 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు క్యాబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ ఉద్యోగుల సంఘాలు కలువడం జరిగింది. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి సమక్షంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.రాములు, ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, మహిళా అధ్యక్షురాలు రాధ, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(టీజీఆర్ఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, సీసీఎల్ఏ యూనిట్ అధ్యక్షుడు రాంబాబు, కృష్ణ చైతన్య, పూర్వ వీఆర్వో, వీఆర్ఏ సంఘాల నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ సంఘాల నేతలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నట్టుగా చెప్పారు. ఉద్యోగుల వేతనాలను నెల మొదటి వారంలోనే ఇస్తున్నామన్నారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ శాఖలను బలోపేతం కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కొత్తగా పోస్టుల మంజూరు చేసిందన్నారు. గ్రామ స్థాయిలో 10,954 గ్రామ స్థాయి పరిపాలన అధికారులు (జీపీఓ), కొత్త డివిజన్లకు, మండలాలకు 361 పోస్టుల మంజూరు, 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు రాష్ట్ర క్యాబినేట్ ఆమోదం కూడా లభించిందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి లక్ష్మీ నరసింహులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు %ూ.ూ%.రాఘవేందర్, పూర్వ వీఆర్ఏ సంఘం అధ్యక్షుడు ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్సీ బాలుర వసతి గృహ సముదాయం, వార్షికోత్సవం




**ముఖ్యఅతిథిగా హాజరైన టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** ఖమ్మం నగరంలోని ఎస్సీ బాలుర వసతి గృహ సముదాయం "హాస్టల్ డే" కార్యక్రమము, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ హాజరైనారు. ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, విద్యార్థులు ఆటపాటల మధ్య హాస్టల్ వార్షికోత్సవం నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని, విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకుంటూ, మంచి పౌరులుగా ఎదగాలని, అన్ని అంశాలలో ప్రావీణ్యం సంపాదించాలని, భవిష్యత్తు అవసరాలకు అను గుణంగా ఉన్నత విద్యను అభ్యసించాలని, ప్రభుత్వం అందించే సదుపాయాలను సక్రమంగా వినియోగించుకుంటూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని, మీకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. ఈ సందర్భంగా కస్తాల సత్యనారా యణ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని హాస్టల్లో ప్రతి సంవత్సరం వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. ఇక్కడ కూడా ప్రతి సంవత్సరం చాలా ఘనంగా నిర్వహిస్తున్నారని ,ప్రత్యేకంగా ప్రభుత్వం నుంచి ఏవైతే ఉచిత వస్తువులు వస్తున్నాయో వాటన్నిటిని అందరికీ తెలిసే విధంగా స్టాల్ ఏర్పాటు చేసి ప్రదర్శించడం అనేది చాలా బాగుంది అని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మూలంగా విద్యార్థుల్లో నూతన ఉత్తేజం వస్తుందన్నారు. అదేవిధంగా వసతిగృహాలలో విద్యార్థులకు అన్ని వసతులు సమకూరుస్తున్నామని, మెనూ సక్రమంగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పడం జరిగింది. టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పదవ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణులై, ఆర్థిక ఇబ్బందులు ఉండే విద్యార్థులకు వారి చదువులకయ్యే ఖర్చులు కొంత బరిస్తానని, విద్యార్థులు మంచిగా చదువుకోవాలని చెప్పారు. టీఎస్ కార్యదర్శి కొణిదేన శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమానికి రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులందరికీ మంచి భవిష్యత్తు కొరకు మంచిగా చదవాలని ఆకాంక్షించారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ త్వరలోనే పబ్లిక్ పరీక్షలు వస్తున్నందున విద్యార్థులు ఎలాంటి భయాలకు లోనుకాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని, ఉపాధ్యాయులు మన భవిష్యత్తు కొరకు నిరంతరం కష్టపడుతూ మనల్ని ఉన్నత విద్యావంతులుగా చేయుటకు కృషి చేస్తున్నారు కావున గురువులను గౌరవించాలి పెద్దలను గౌరవించాలి అని అన్నారు. హాస్టల్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రభుత్వం నుంచి అందిస్తున్న ఉచిత వస్తువుల స్టాల్ అందరినీ ఆకర్షించింది. అనంతరం కాంప్లెక్స్ హాస్టల్ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో టీజీవో ఖమ్మం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్, టీఎన్జీవోస్ నాయకులు గంగవరపు బాలకృష్ణ, జయపాల్, ఎర్ర రమేష్, తాళ్లూరి శ్రీకాంత్, పెద్దినేని రాధాకృష్ణ, భూస చంద్రశేఖర్, కోణార్ హరికృష్ణ, వీరాంజనేయులు, అస్లాం, ఎన్ .విజయ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటరమణ, ఇంచార్జ్ ఎ ఎస్ డబ్ల్యూ ఓ, అబ్దుల్ రావూఫ్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వర రావు, కోశాధికారి కే.తిరుపతిరావు వసతి గృహ సంక్షేమ అధికారులు టీ.స్టాలిన్, ఎస్.వెంకట్ రెడ్డి, జి.వరలక్ష్మి, వై.మల్లారెడ్డి,ఎం.విజయలక్ష్మి మరియు విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో పాటు నాలుగో తరగతి సిబ్బంది పాల్గొన్నారు.

## హైదరాబాదులో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బిజీ..బిజీ



**ఇల్లందు సూర్య ( మేజర్ న్యూస్) –** హైదరాబాదులో జరుగుతున్న ప్రభుత్వ, పార్టీ సమావేశాలలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య గత రెండు రోజులుగా బిజీబిజీగా ఉన్నారు. శనివారం విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అదేవిధంగా ఆదివారం జిల్లా ఇన్చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాస గృహంలో ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులతో కూడిన సమావేశంలో కూడా పాల్గొన్నారు. రానున్న వేసవికాలంలో తాగునీరు, సాగునీరు, విద్యుత్ సమస్య రాకుండా పగడ్బందీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మంత్రుల దృష్టికి తీసుకుపోయినట్లు సమాచారం.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు





**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్) –** దమ్మపేట మండలంలో జరిగిన పలు శుభకార్యాల్లో అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. దీనిలో భాగంగా ముందుగా మొండివర్రే గ్రామంలో కుంట నాగబాబు కుమార్తె పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. అనంతరం దమ్మపేట మండల కేంద్రంలో జరిగిన ముత్త పుల్లారావు కుమారుడి నూతన వస్త్రాలంకరణ వేడుకలో, రామారావు(మీసేవ)మేనకొడలి నూతన వస్త్రబహుకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నియోజకవర్గ నాయకులు దారా యుగంధర్, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున రావు, పోతినేని వెంకట్ రావు, నందం, అబ్దుల్ జిన్నా, యార్లగడ్డ శ్రీను, భద్ర రావు, బెకం వెంకటేశ్వరరావు, దారా జనార్ధన్, పసుమర్తి రాంబద్రం, రాజు, తదితరులు ఉన్నారు.

## సంపత్ నగర్‌లో ఘనంగా వేంకటేశ్వరుని కళ్యాణం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని గంగారాం పంచాయతీలోని సంపత్ నగర్ గ్రామంలో వెలసిన గిరిజన బాలాజీ దేవాలయంలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రభాత సేవతో ప్రారంభమై యాగశాల, అర్చన చేశారు. అనంతరం స్వామివారి కల్యాణ మండప ప్రవేశం చేసి మధ్యాహ్నం నిర్ణయించిన ముహూర్తానికి స్వామి వారికి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఎన్నారై కొండపల్లి విగ్నేష్, అల్లపల్లికి చెందిన గౌరీశెట్టి నాగభూషణం,భారతమ్మ దంపతులు నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త కొండపల్లి రాజగోపాలకిషన్ – రజిత ఆధ్వర్యంలో నిర్వహించగా, లకావత్ రమేష్, ఇస్లావత్ బాలు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ అర్చకులు రమేష్, అక్కినపల్లి సోమాచార్యులు, యగ్నికులు శ్రీరంగం అజయ్ సాయి చక్రి, శ్రీరంగం విజయ్ సాయి చక్రిలు వ్యవహరించారు.

## కాసాని ఐలయ్య విగ్రహానికి నివాళ్ళులర్పించిన వేల్పుల




**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు దివంగత నేత కామ్రేడ్ కాసాని ఐలయ్య విగ్రహానికి తెలంగాణ ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు నివాళు లర్పించారు. ఆదివారం సుజాతనగర్ లొ ఐలయ్య సంస్కరణ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేల్పుల నరసింహారావు మాట్లాడుతూ తాను విద్యార్థి దశ నుంచి కామ్రేడ్ కాసాని ఐలయ్య ఇచ్చిన స్ఫూర్తితో ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమాలలో పాల్గొన్నానని అన్నారు. ఐలయ్య అనేక ప్రజా పోరాట ఉద్యమాలు నిర్వహించారని, పోడు భూముల సాగు, పొడు భూములకు పట్టాలు, వ్యవసాయ కూలీల రేట్ల పెంపు వంటి ఉద్యమాలను ఆయన ముందుండి నడిపారని నరసింహారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలొ మిరియాల కిరణ్ కుమార్, కొమ్మినేని నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, కడియాల కృష్ణ, రాజేష్ పాల్గొన్నారు.

# దివ్యాంగులు యూడిఐడి కోసం దరఖాస్తు చేసుకోండి

### మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) –** దివ్యాంగులకు ఉద్యోగ ఉపాధి, విద్య, పెన్షన్లు పొందేందుకు దేశవ్యాప్తంగా ప్రయోజనం చేకూరే విధంగా రూపొందించిన యూనిక్ డిసేబిలిటీ ఐడెంటిటి కార్డు, (యూడిఐడి) పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్డు దేశవ్యాప్తంగా ఉపయోగపడు తుందని, ఈనెల నుండి 21 రకాల అంగవైకల్యాలకు సంబంధించి యూడిఐడి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇంతకు ముందు సదరం క్యాంపుల ద్వారా 7రకాల అంగవైకల్యాలకు మాత్రమే సర్టిఫికెట్లు జారీ చేయబడేవని, ఇకనుండి సదరం బదులు యూడిఐడి పోర్టల్ లో లబ్దిదారులు స్వయంగా గానీ, లేదా మీ సేవ కేంద్రాల ద్వారా గానీ వారి పూర్తి వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు యూడిఐడి కార్డులు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా దివ్యాంగుల చిరునామాకు పంపిస్తారన్నారు. లేదా ఆన్‌లైన్‌లో కూడా డౌన్లోడ్ చేసుకోవచ్చని, ఇప్పటికే సదరం సర్టిఫికేట్ కలిగి ఉన్న దివ్యాంగులు తెలంగాణ రాష్ట్రంలో పెన్షన్, ఇతర ప్రయోజనాలను రాష్ట్రంలో యధావిధిగా పొందగలుగుతారని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే యూడిఐడి కార్డు తప్పనిసరని అన్నారు. మార్చి 1, 2025 నుండి కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు తాము గతంలో పొందిన సదరం సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డు, సంతకంతో యూడిఐడి పోర్టల్ లో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇకపై సదరం సర్టిఫికేట్ జారీ చేయబోరని. తాత్కాలిక అంగ వైకల్యము ఉన్న దివ్యాంగులు తమ సదరం సర్టిఫికెట్ రెన్యువల్ చేసుకునేటప్పుడు ఖచ్చితంగా యూడిఐడి పోర్టల్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇట్టి విషయాన్ని దివ్యాంగులు గమనించాలని సూచించారు. ఇతర వివరాలకు 8520860785 సంప్రదించాలని కోరారు.

# కార్మికులను కొట్టి చంపుతామని తోటి కార్మికుల బెదిరింపులు!

### భయాందోళనలో కార్మికులు

### తమకు రక్షణ కల్పించాలని కోరుతున్న కార్మికులు




**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** కార్మికులను ఉరికించి ఉరికించి కొట్టి చంపుతామని తోటి సింగరేణి కార్మికుల మీద ఒక ముగ్గురు జి కే ఓ సి కార్మికుల దౌర్జన్యం. వివరాల్లోకి వెళ్తే..శుక్రవారం ఉదయం జికే ఓసి లో మొదటి షిఫ్ట్ లో మస్టర్ పడ్డ భీముడ్,ధరియా సింగ్, హీరలాల్ అనే కార్మికులు ఒక కాంట్రాక్టు కార్మికుడిని కొత్తగూడెం ఏరియా స్టోర్ లోపలికి తీసుకు వచ్చి అక్కడ విధులు నిర్వర్తిస్తున్న సింగరేణి కార్మికులను, కాంట్రాక్టు కార్మికులను పని స్థలం లోకి పోయి అందరినీ పిలిచి నిలబెట్టి ఇష్టం వచ్చినట్టు బూతులు తిడుతూ ఉరికించి ఉరికించి కొట్టి చంపుతామని బెదిరించారు. తమను యెందుకు తిడుతున్నావ్ అని అక్కడి కార్మికులు ప్రశ్నిస్తే మీరు అందరూ కలిసి తమ వాడిని పనిలో నుండి తీసివేయించారు. మీ అంతు చూస్తాం అని బెదిరించారు. అసలు విషయం ఏమిటంటే భూక్యా రమేష్ అనే కాంట్రాక్టు కార్మికుడు కొన్ని నెలలుగా కొత్తగూడెం ఏరియా స్టోర్ లో డి ఎల్ ఆర్ గా పని చేస్తున్నాడు. అతను ప్రతి రోజూ విధులకు తప్ప తాగి వచ్చి స్టోర్ లో ఏ పని చేయకుండా నిర్లక్ష్యంగా ఉండేవాడు. ఒక సందర్భంలో స్టోర్ లోని ఇంజినీర్ పోయి తప్పతాగి పడుకున్న రమేశ్ నీ లేపిన కూడా లేవకుండా మద్యం మత్తులో ఉన్నవాడిని మందలించి వదిలిపెట్టాడు. ఇదేమిటని ఎవరైనా కార్మికులు రమేష్ ను ప్రశ్నిస్తే ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తూ తోటి కాంట్రాక్టు కార్మికులను, పర్మనెంట్ కార్మికులను ఇష్టం వచ్చినట్టు తిడుతూ ఉండేవాడు. రాను రాను తోటి కార్మికుల మీద దౌర్జన్యం గుండాగిరి పెంచుతుపోయాడు. ఒకసారి ఒక కాంట్రాక్టు కార్మికుడి మీదకు కత్తి పట్టుకుని పోయి చంపడానికి ప్రయత్నం చేస్తే అక్కడ ఉన్న రెగ్యులర్ కార్మికులు అడ్డుకుని సుమారు స్టోర్ మొత్తం లోని 52 మంది కార్మికులు రాతపూర్వకంగా ఫిర్యాదు సంతకాలు చేసి అతని మీద చర్య తీసుకోవాలని సదరు వ్యక్తి పని చేసే కాంట్రాక్టర్ ను, హెచ్ఓడి నీ కోరారు. దీనికి స్పందించిన అధికారి అంతర్గత విచారణ చేసి రమేష్ అనే కాంట్రాక్టు కార్మికుడు చేస్తున్న ఆగడాలను గుర్తించి స్టోర్స్ లో కొన్ని రోజులు డ్యూటీ లు ఇవ్వకుండా పక్కకు పెట్టారు. దీనితో అతని కోసం జికే ఓసి లో పని చేస్తున్న భీముడు , ధరియ సింగ్, హీరాలాల్ అనే ముగ్గురు వ్యక్తులు తమకు కేటాయించిన విధులు పక్కకు పెట్టీ ఏరియ స్టోర్స్ లోకి వెళ్లి మరింత రెచ్చిపోయి ఒకవైపు రమేష్ ను ఊరి వేసుకుని ఆత్మహత్య చేసుకొమ్మని ఉసిగొల్పుతూ కార్మికులను బ్లాక్మెయిల్ చేస్తూ మరోవైపు వాడికి ఏమైనా అయితే స్టోర్ కార్మికులను ఉరికించి ఉరికించి కొట్టి చంపుతామని బెదిరిస్తూ స్టోర్ లోని కార్మికులను భయభ్రాంతులకు గురిచేశారు. దీనితో హడలిపోయిన కార్మికులు మళ్ళీ ఒకసారి అధికారికి ఫిర్యాదు చేయడంతో ఆ అధికారి సెక్యూరిటీ వాళ్ళను పిలిపించి జికే ఓసిలో మస్టర్ పడి డ్యూటీ చేయకుండా స్టోర్ కి వచ్చి కార్మికులను బెదిరిస్తున్న భీముడు, దరియా సింగ్, హీరలాల్,రమేష్ లను బయటికి పంపించారు. ఈ విషయమై స్టోర్ లో నీ కార్మికులు భయాందోళనకు గురయ్యారు. తమ పని స్థలాలకి వచ్చి మమ్మల్ని ఇలా ఉరికించి కొట్టి చంపుతామని బెదిరిస్తున్నారు. ఇక డ్యూటీ కి వచ్చే మార్గమధ్యలో మమ్మల్ని ఏమైనా చేస్తే దిక్కు ఎవరని తమకు రక్షణ కల్పించాలని స్టోర్స్ అధికారినీ వేడుకున్నారు. వారి మీద కంపెనీ స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఏరియా స్టోర్స్ కార్మికులు కోరుతున్నారు. అసలే జి కే ఓ సి మూతపడి కార్మికులను ఎక్కడెక్కడికో ట్రాన్స్ఫర్ లు చేస్తే ఇక్కడ పైరవీలతో జి కే ఓ సి లోనే తిష్ట వేసిన భీముడు,దరియ సింగ్, హీరాలాల్ లు వాళ్ళ పని వారు చేయకుండా కాలిగా ఉంటూ స్టోర్స్ లో కి వెళ్ళి మరీ పని చేసుకుంటున్న కార్మికులను పని చేయకుండా సుమారు రెండు గంటల పాటు వర్క్ హ్యాంపర్ చేశారు. ఈ ముగ్గురి మీద మేనేజ్మెంట్ ఏ విధమైన చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

## వికే ఓసిపిని సింగరేణి సంస్థ ద్వారానే నడపాలి

### ఐఎన్‌టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియా పరిధి లో వెంకటేష్ ఖని(వికే ) ఓసిపి ని ప్రవేట్ పరం కాకుండా సింగరేణి యాజమాన్యం చేయాలని , వెంకటేష్ ఖని మైన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు సింగరేణి సంస్థ ద్వారానే నడపాలని ప్రైవేట్ పరం చేసినచో ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి యూనియన్ కొత్తగూడెం ఏరియా ద్వారా ఆందోళన లను చేపడతామని ఐఎన్ టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్



ఎండి రజాక్ కొత్తగూడం ఏరియా జనరల్ మేనేజర్ సాలెం రాజు కి తెలపడం జరిగింది. దానికి గాను జి ఎం ఉన్నత అధికారుల దృష్టి తీసుకెళుతున్నామని, సాధ్యమైనంతవరకు మన మిషనరీ మన మాన్ పవర్ తో నడపడానికి చూస్తామని తెలిపారు.